సారథి చిత్రం...
రోజులు మారా
అర్థణా

కథ

కోటయ్య బ్రతికిచెడ్డ రైతు. కామందు సాగరయ్య పొలం కౌలుకి చేసినంతకాలమూ తన బ్రతుకు నానాటికి తీసికట్టవుతూనేవుంది. కూతురు భారతి పెళ్ళీడుకొచ్చి ఇంట్లోవుంది. అందొచ్చిన కొడుకు వేణు సలహాతో కోటయ్య సాగరయ్య కౌలుమానుకొని కరణంతో చెప్పి స్వంతంగా నాలుగెకరాల బంజరు సాగుచేసుకొన్నాడు. కాని కరణం కోటయ్యను మోసగించి సగం పంటను కాజేస్తాడు.

అదే ఊరిలో మాజీ సిపాయి రత్నం ఉన్నాడు. అతను రాధ అన్నపిల్లను పెంచి పెద్దదానిని చేశాడు. కాని పెళ్ళికి పుట్టిన పిల్లకాదని రాధపైన ఒక అపవాదు ఉంది. ఆమె మేనమామ పోలయ్య ఆ గ్రామంలో రౌడీ. సాగరయ్య కొలువులో ఉండేవాడు. రాధ తననే తప్పక వివాహం చేసుకొంటుందని పోలయ్య ధీమా. కాని రాధకు అతనంటే అసహ్యం.

కాబోయే వియ్యంకుడు వెంకటాద్రి కోటయ్యను పెళ్ళికి తొందర పెడతాడు. గోపాలమూ, భారతీ పరస్పరం ప్రేమించుకున్నారు. వేణుకీ, తల్లిదండ్రులకూ గోపాలం అంటే యిష్టమే. కాని, కనీసం 500/- లయినా కట్నం ఇవ్వక తప్పదని వెంకటాద్రి పట్టుబడతాడు. విధిలేక కోటయ్య సాగరయ్యని అప్పడగబోతాడు. ఇదే సమయమని ఒక కర్కు-లకల్లెం దస్తావేజుమీద తండ్రీ, కొడుకుల నిద్దరినీ సంతకంచెయ్యమని సాగరయ్యంటాడు. వేణు నిరాకరించి వెళ్లిపోతాడు. భారతికి పెళ్ళిచేయడం వేణు కిష్టంలేదేమో అని కర్ణం ఒక విష.బీజం విసురుతాడు. కోటయ్య కోపంతో ఇంటికొచ్చి ఆమాటునే వేణు వెంఖాన అంటాడు.

వేణు విచారంతో వుండగా, రాధ వచ్చి ధైర్యం చెపుతుంది. ఇద్దరూ ఉత్సాహంగావున్న సమయంలో కర్ణమూ, పోలయ్యా వాళ్లను పట్టుకొని కోటయ్య దగ్గరకు తీసుకెళ్తారు. ఆ తగువులో రాధను తాను పెళ్ళి చేసుకుంటానని వేణు చెప్పవలసివస్తుంది. కోటయ్య మండిపడి కొడుకు నింట్లోనుంచి పొమ్మంటాడు.

మరే గడబిడా లేకుండా చేయడంకోసం వేణుకీ రాధకూ పెళ్లి చేస్తారు. ఊళ్లో సాగుచేయడానికి బంజరే లేదని కర్ణం అంటే వేణు స్నేహితులతో కలసి కలక్టరు దగ్గరకు పిటీషను తీసుకుపోతారు. కలక్టరు పిటీషను విచారణ చెయ్యడానికి వస్తాడు. కరణం, సాగరయ్యల కుతంత్రాలన్నీ కడిగి కళ్ళ ఎదుట పెడతాడు వేణు. కరణానికీ, సాగరయ్యకూ తగిన ఆజ్ఞలు జారీచేసి కలెక్టరు వెళ్ళిపోతాడు.

సాగరయ్య ఎన్ని ఆటంకాలు కలిగించినా, వేణు జట్టు వాటిని లెక్క-చేయకుండా సాగు కొనసాగిస్తూనే ఉంటారు.

సాగరయ్య రెచ్చిపోతాడు. పోలయ్యను నిష్కా-రణంగా కొట్టి, తిండిపెట్టకుండా పొమ్మంటాడు. పోలయ్యకు కొంత కనువిప్పు కలుగుతుంది. కట్నం ఇవ్వలేక కోటయ్య విసిగిపోయి, ఒక ముసలికి భారతి నియ్యడానికి నిశ్చయించుకుంటాడు. భారతి అన్నతో చెప్పడానికి వెళ్తుంది. అది విన్న రాధ గోపాలాన్ని నిలదీసిఅడుగుతుంది. దానితో కట్నం గిట్నం లేకుండానే భారతిని పెళ్ళిచేసుకుంటానని గోపాలం తండ్రితో పట్టుబడతాడు. వెంకటాద్రి అంగీకరిస్తాడు.

కాని, ఈ సంబంధం మానుకొమ్మని సాగరయ్య కోటయ్యను బలవంతం చేస్తాడు. దానితో కోటయ్యకూడా ఎదురుతిరుగుతాడు.

తరువాత ఏం జరిగిందో తెరపై చూడండి.

పాటలు

పాట: 1 వేణు మున్నగువారు

వేణు : ఒలియ ఒలియో ఒలియా - రావేలుగలవాడ రారర పాలిగాడ
ఒలియో ఒలీ పాలియో పాలీ - వెయివేలుగలవాడ రారా పాలీ
వేగుచుక్కా బొడిచి వినువీధికెక్కరా
కొక్కొరోయని కోడిపుంజు కూతేసెరా
కల్లోలపడి జగము త్రుళ్ళిపడి లేచెరా
బూటకపు బ్రతుకోళ్ళ ఆట కట్టిందిరా ॥ఒలియో॥

కోటయ్య: పైవాళ్ళ లంచాల బాధలేకుండాలి
వడ్డీ డబ్బులవాళ్ళ వాతబడకుండాలి
చెమటుదీసిన శ్రమా చేతులోకందాలి
మాచేను పండాలి మా యిల్లు నిండాలి ॥ఒలియో॥

వేణు : పైరు జేసేదొకడు పంట గోసేదొకడు
చెట్టు నాటేదొకడు పండ్లు మెక్కేదొకడు
పసుల మేపేదొకడు పాడి తాగేదొకడు
పాటంత ఒకడిది ఫలితమింకొకడిదీ ॥ఒలియో॥

భూమయ్య: ఇంటి పెత్తనమొకడు వీధి పెత్తనమొకడు
గ్రామ పెత్తనమొకడు సీమ పెత్తనమొకడు

రఘు . అందరూ అందలం ఎక్కికూర్చుంటేను
అసలు మోసేదెవరో అంతుదేలకపోయె ॥ఒలియో॥

వేణు : గోచిపాతని యొకడు ఘోషపెడుతున్నాడు
కోటుబేదని యొకడు గొడవ జేస్తున్నాడు
తిండిదొరకక ఒకడు తిప్పలూ పడుతుంటె
తిన్నదరుగక ఒకడు తికమకలు పడెనురా ॥ఒలియో॥

వేణు : ఉన్న పన్నులకొకడు ఓపలేకున్నాడు
కొత్తపన్నుల నొకడు గుంజబోతున్నాడు
బంజరే లేకొకడు ప్రార్థిస్తు వుంటేను
చెరువుగట్టుక ఒకడు చేనుజేస్తున్నాడు ॥ఒలియో॥

కరువుకాటాకాల బరువు మోయాలిరా
పరులనోటికి జడిసి బ్రతుకు దోయాలిరా
అమ్మబోతే అడివి కొనబోతె కొరివిరా
న్యాయమంటే వినే నాథుడే లేడురా ॥ఒలియో॥

కోటయ్య: ఓ బొజ్జగణపయ్య ఉండ్రాళ్ళు బోస్తాము
గంగమ్మ తల్లిరో పొంగళ్ళు పెడతాము
మా సెడువు పుట్టెడై మారాశి పెరిగితే
పాలిపోలేరుంగ నిన్ను పూల పూజిస్తాము ॥ఒలియో॥

వేణు : బంతిమాలు బంతిమాలుయ్యాలో
ఎల్లెల్ల బంతిమాలుయ్యాలో - పుల్లెల్ల బంతిమాలుయ్యాలో
దున్నలూ దొక్కంగ తూగిందిరాశి - ఉయ్యాలో
ఎద్దులూ దొక్కంగ ఎదిగిందిరాశి - ఉయ్యాలో
రాశెక్కి పొలిగాడు రంపటిల్లాడే
వామెక్కి పొలిగాడు వంతబాడాడే
కళ్ళంలో పొలిగాడు గంతులేశాడే
మాచేలో పొలిగాడు మంచెవేశాడే
బంతిమాలు బంతిమాలుయ్యాలో - ఎల్లెల్ల బంతిమాలుయ్యాలో

పాట 2 రాధ

ఆడుదమా జోడుకలసి పాడుదమా హాయిగా
ఎవరూ లేరుగా మన సరదాతీరగా
పూలుచూసి సైగచేసి- మేలని తలలూపగా
పిల్లగాలి మెల్లసోలి - బడలికల్ల బాపగా
పూదీవియలాడగా - దేవతలే చూడగా...ఓ ఓ
ఈ ఆకులలో ఆకులమయి పూవులలో పూలమై
కలసీ పోదమే మనకది యామోదమే ||ఆడుదమా||
చిగురుటాకు మరకతాలు - పసరుపూలు నీలాలు
పోరమొకటె చాలదా - కోటివిలువ చేయదా
అందాలకు రాణివే - సింగారపు రాణివే...ఓ...ఓ...
ఇంక నీ మనసూ నా మనసూ యేకముగా నుందుమే
అది యానందమే మనసుకదే అందమే ||ఆడుదమా||

పాట 3 వేణు - రాధ

ఇదియే హాయీ కలుపుము చేయీ - వేయి మాటలేల నింక
రాధ : ఆ చూపులోనే కురియును తేనే-చిరునగవాహా వెలుగుల వానే
మనసెదో హాయి సోలునే...ఓ...
నీవాడిన మాటా సాటిలేని పూలబాట ||ఇదియే హాయీ||
వేణు : అందాలలోనా నడవడిలోనా-తొలుతను నీవే తెలియగరావే
బ్రతుకున మేలు చూపవే
నీ చూపే చాలూ అదే నాకు వేనవేలు ||ఇదియే హాయీ||
రాధ, వేణు: ఈ లోకమేమో మరే లోకమేమో
మనసులతోనే తనువులు తేలే - బ్రతుకిక తూగుటూయెలే
ఈలాటీ ప్రేమా లోటులేని మేటిసీమ ||ఇదియే హాయీ||

పాట 4 పోలయ్య

అక్కల్లారా అన్నల్లారా
విన్నారా మీరంతా కన్నారా యీవింత నాదీపెల్లి నాదీపెల్లి
తరులారా గిరులారా నరులారా వానరులారా
నాదీపెళ్ళి నాదీపెళ్ళి నాదీపెళ్ళి నాదీపెళ్ళి
చుట్టుపక్కములు రాకున్నా - మేళతాళములు లేకున్నా
పిల్లనిచ్చినా యివ్వకపోయినా - మంగళసూత్రం కట్టేస్తాన్
మంచి ఛాన్సు నే కొట్టేస్తాన్
||నాదీపెళ్ళి||
పిలచినవాళ్ళకి పీటలువేసాన్ - తోసుకువస్తే తలుపులు మూసాన్

అశ్వత్థామలు అఁ! ఊఁ! అన్నా - బడితె పూజతో పంపిస్తాన్
అలులు బలబల - లబలబలబలబలాడిస్తాన్ ॥సాదీపెళ్లి॥
పందిరిమంచం వేయిస్తాన్ - పట్టుపరుపుపై పవళిస్తాన్
ఆవిడ తెచ్చిన తమలపాకులూ - ఆవిడ ఆవిడ ఆవిడ
ఇంటావిడ - మా ఆవిడ తెచ్చిన తమలపాకులూ
ఆకు మిగల్చక మేసేస్తాన్ - అహ్హాహ్హాయని ఆనందిస్తాన్ ॥సాదీపెళ్లి॥
నామాటంటే ఊరే కదలూ - నాయేటంటే అందరికడలు
మామ మెదడులో రైళ్ళే మెదలు-మహామావాళ్ళకు గుండెలు బగులు
విన్నారా మీరంతా కన్నారా యీ వింత
చెట్టుల్లారా పుట్టల్లారా పైనబోయే పిట్టల్లారా
విన్నారా మీరంతా కన్నారా యీ వింత
సససని సరిసని మనినిదనిసనిద మదదపదా దసనిదపమపా
సాదీపెళ్ళి సాదీపెళ్ళి సాదీపెళ్ళి సాదీపెళ్ళి - పెళ్ళి పెళ్ళి పెళ్ళి పెళ్ళి

పాట 5 ఏరువాక నృత్యము

కల్లాకపటం గానని వాడా - లోకంపోకడ తెలియనివాడా
ఏరువాకా సాగరోరన్నో చిన్నన్న
నీ కష్టమంత తీరునురోరన్నో చిన్నన్న
నవధాన్యాలను గంపకెత్తుకొని-చద్దియన్నము మూటగట్టుకొని
ముల్లుగర్రను చేతపట్టుకొని-యిల్లాలును నీ వెంటబెట్టుకొని ॥ఏరువాకా॥
పడమట దిక్కున వరద గుడేసే-ఉరుముల మెరపుల వానలుగురిసే
వాగులు వంకలు ఉరవడిజేసే-ఎండినబీళ్లూ యిగుళ్లు వేసే ॥ఏరువాకా॥
హెచ్చరికలు సరిజూచి పన్నుకో - యెలపట దాపట యెడదోలుకో

చాలుదప్పకా కొండ్రవేసుకో-విత్తనము విసిరిసిరి చల్లుకో ॥ఏరువాకా॥
పాలాలమ్ముకొని పోయేవారూ-టౌనులో మేడలు కట్టేవారూ
బ్యాంకులో డబ్బు-దాచేవారూనీ శక్తినిగమనించరువారూ ॥ఏరువాకా॥
పల్లెటూళ్లలో చెల్లనివాళ్లూ-పాలిటిక్సుతో బ్రతికేవాళ్లూ
ప్రజాసేవయని అరిచేవాళ్లూ-ఒళ్లువంచి చాకిరికిమళ్లరూ ॥ఏరువాకా॥
పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లే-ఓట్లుగుంజి నిను మరిచేవాళ్లే
నీవే దిక్కని వత్తురు పదవోయ్
కొత్తపదాలు మారాయ్ రాజులుమారాయ్ ॥ఏరువాకా॥

పాట 6 వేణు మున్నగువారు

రండయ్య పోదాము మనము
లేచి రండయ్య పోదాము మనము
ఇకను కొండలన్నీ పిండికొట్టి పారేద్దాము
బసవన్న చెండించి రంకవేస్తున్నాడు
పాలేరు మనతోటి పయనమౌతున్నాడు
భూదేవి కరుణించి పులకాంకురంబెత్తి
రత్నాల ముత్యాలరాశి గురిపిస్తుంది ॥రండయ్య॥
కాపు బిడ్డేగాని గడ్డ బిడ్డేగాదు
కోటీశ్వరులుకూడ కొండ్రకే లోకువ
ఏకధాటిగ మనము ఏకమై నడవాలి
కరువు రక్కసిగుండె తారితీ పోవాలి ॥రండయ్య॥

తుంగభద్రా కృష్ణ గోదావరీనదులు-చెంగుచెంగున దొరలిచేలపై తిరగాలి
గట్లు తెన్నుక పంటకాలువలు పారాలి
గర్భదారిద్ర్యమ్ము కడ తేరిపోవాలి ॥రండయ్యా॥

బంజర్లనన్నిటిని బదబదాలుగ జేసి-అడవులన్నీ హతాహతముగా చెక్కే-సి
దేవుడిచ్చిన తీర్థ మెవడడ్డగించినా-ప్రవహింపజేస్తాం బ్రతుకు సాగిస్తాం
గంగామహాదేవి గబగబా రావాలి-గిరగిరా జరజరా తిరిగి హోరెత్తాలి
జలజలా బోలబోలా నదులుపరుగెత్తాలి-వీళ్లకోళ్ళైకమై. ఎగసినీళ్ళరకాలి
కదలిరావమ్మా పొంగిరావమ్మా దూకిరావమ్మా

పాట : 7 : వేణు మున్నగువారు

మా రాజ వినవయ్యా మాగాణి నాటేటి-మానవులకుండేటి చింత

రాధ : పొద్దున్నె రమ్మని పోరుబెడతారు
మద్ద్యాలకూటికే మసలుకోనీరు
మూరేడు గర్భంలో చొచ్చుకున్నదాక
నారుయేతలో మమ్ము నడుమెత్తుకోనీరు ॥మారాజ॥

వేణు : కడుపుమాడి మేము కాళ్ళయేళ్ళబడితె
రేపుమాపని చెప్పి తిప్పుకుంటారు
ఇపుడుగాదని బలే యేష్టపడతారు
కాదుగూడాదంటె కసురుకొని విసురుకొని
పిచ్చికొల్లల మాకు బొచ్చె బోరిస్తారు ॥మారాజ॥

రాధ : ఎంత కేదామన్న ఏడాది పొడుగునా
పని పూటుగా దొరకబోదండి-బాకీలుచేసి బ్రతకాలండి
కూటికే చాలదు గుడ్డకే మిగులదు
కడుపులో కాళ్ళెట్టి కాలమ్ముదోయాలి ॥మారాజ॥

వేణు : అప్పడిగితే బాబు ఆధారమేమిటని
చేతితోనే సున్న బెడతారు-పెదవి విరచీ బెట్టుచేస్తారు
అంతగా బతిమాల్తె ఆరుగాలముగూడ
వెట్టిచాకిరితోటె వేధిస్తువుంటారు ॥మారాజ॥

రాధ-వేణు: కష్టాలుపడి కడుపుకాలు రోజులుపోయి
కమ్మనీ రోజులొచ్చాయి-ప్రజలమాటే గెల్చెనోయి
బంగారు పండింతుమోయి
పాటుచేయక వెట్టి బూటకాలతో బరువు పాతకాలం-
గడచిపోయింది

పాట 8 బిచ్చగత్తె

ఇంతేనా - ప్రేమలుకోరిన
ప్రతిఫలమంతా చింతేనా - ఈ చింతేనా చింతేనా-
మా ప్రేమలు కోరిన ప్రతిఫల మింతేనా ఈ - చింతేనా
పూలతోటయని సుఖముల మూటని-భూమంతా ఒక స్వర్గసీమయని
తలచిన ప్రేమను తారుమారుగా-వాడిముండ్లుగల పుంతేనా-ఈచింతేనా
దూరలు రోషాల్ సాకులె చూచీ-హృదయము మాటే వదిలివేయుదురు
వీరా । ప్రేమకు పెత్తనదారులు-మెత్తని మనసుకు మిగిలినదంతా

కల్లాకపటములేని ప్రేమికులు-కలలను కట్టిన గాలిమేడలటు
కూలిపోవుటేనా - యిటు-జాలినేడ్చుటేనా

పాట : 9 భారతి - రాధ - వేణు

భారతి : చిరునవ్వులు వీచే - అదిగో నా ఆశలు ఫలియించే
మదిలోని ఊహాలు పువ్వులు పూచీ వలపులు గురిపించే
పరుగెత్తెను కాలువనీళ్లూ - తలయెత్తెను ఆవేశాలు
పులకించెను నవభావాలు మిలికించెను ఆలోచనలు

రాధ : అనుకొన్న వన్నకాడే అనురాగం జూపెగా
ఆహోవో వలలోజిక్కెనుగా అది యెమొకాని-॥అదిగో నీ ఆశలు॥

వేణు : చిలకంచుల చీరాగట్టి సిగపూలతో షికారుకొస్తే
నిలువెత్తున పెరిగిన చేనూ నిను జూచీ కన్నుగీటెగా

రాధ : వరికన్నె రమ్మని నిన్నే సైగలెన్నో చేసెగా
ఓలిపాట పాడుమని నవ్వెగా-పొలిపాట పాడుమని నవ్వెగా
అది యెమొకాని ॥అదిగో మన ఆశలు॥

భారతి : వరికంకుల ముంకులందీర వదినమ్మరు వేవిళ్ళూరే
కలహాలన్నీ గతించే వరహాలరోజులు వచ్చే

వేణు : నివు గంటె భాగ్యంపండీ పాపాయింట్లో దోగును
వేణు : } పైరినిన పాతర నిండునూ
రాధ : } దేశానికి సౌఖ్యం గల్గునూ
భారతి: } ఆనందమూను ॥అదిగో మన ఆశలు॥

పాట 10 గోపాలం

ఎల్లిపోతుం దెల్లిపోతుంది - జోడెడ్లబండి
పెళ్ళోళ్ళరిబండి ఎల్లిపోతుందెల్లిపోతుంది
అతుకుబొతుకుల్లేని బండి-గతుకుదుకు భయపడని బండి
కాలచక్రంధాటికన్నా గబగబా పరుగెత్తుబండి ॥ఎల్లిపోతుందెల్లిపోతుంది॥
కోడెలంటే కోడెలా యీ-బండిలాగే కోడెలూ - అందమైన కోడెలూ
బల్ పందెమాడే కోడెలూ-సాలూరు సంతకాడ సైయన్న కోడెలూ
కోటయ్య కొండకాడ గెలుచన్న కోడెలూ
శిగామోర్ల కోడెలూ టంగువార్ల కోడెలూ
పాలపండ్ల కోడెలూ పరుగులెత్తే కోడెలూ
వంటిమీదచేయివేస్తే మింటబోయె కోడెలూ ॥ఎల్లిపోతుందెల్లిపోతుంది॥
పెళ్లియంటె పెళ్ళిరా - యిది పేరుమోగే పెళ్ళిరా
వీధిలోన నిలువబెట్టి వేలువేలూ పాటబెట్టి
వెర్రియావేశాలు బుట్టి కన్నవార్ని కాళ్ళుబట్టి
ఇల్లువాకిలి కుదువబెట్టి అల్లుడికి కట్నంగట్టి
చుట్టుపక్కాలందరికి పెట్టలేకా చాటగొట్టి
రభసజేసే పెండ్లికాదిది - రట్టులోబడు పెండ్లికాదిది
చూడచక్కని పెండ్లిరా - బహు
వేడుకైనా పెండ్లిరా ॥ఎల్లిపోతుం దెల్లిపోతుంది॥
పల్లెటూరి బాబులంతా భళీభళీయని మెచ్చుబండి
హాగిహారాదుల అద్దగించిన ఆపళక్యంగాని బండి
ఘంటల గణగణనాదంతోటి-మువ్వల ఘలఘలమోతలతోటి
పెళ్లివారి పందిరిలో ఘాళ్ళుఘాళ్ళున దూకేబండి ॥ఎల్లిపోతుందెల్లిపోతుంది॥

నటీ నటులు

నాగేశ్వరరావు, రేలంగి, సి. యస్. ఆర్., పెరుమాళ్లు,
రమణారెడ్డి, నరసింహారావు, సీతారామ్,
ఆర్. వి. కృష్ణరావు

జానకి, అమ్మాజీ, హేమలత, వహీదా

మోహనదాసు, కొండలరావు, సూర్యనారాయణ, సుబ్రహ్మణ్య చౌదరి, రామకోటి, కె. వి. సుబ్బారావు, ఎ.వి. సుబ్బారావు, ప్రసాదరావు, బొడ్డపాటి కృష్ణారావు, సత్యం, వెంకోబారావు, కె. యస్. రెడ్డి, చినరాఘవ, సూరి, నాగేశ్వరరావు, వెంకటప్పయ్య.

అంజనీబాయి, సరోజిని, సరస్వతి, కళ, భ్రమరాంబ,

పాటలు పాడినవారు : జిక్కి, కృష్ణకుమారి, ఘంటసాల, మాధవపెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వరరావు.

టెక్నీషియన్లు :

రచన - సంభాషణలు : కొండేపూడి లక్ష్మీనారాయణ

స్క్రీన్‌ప్లే : కొండేపూడి, చాణక్య, సి.వి.ఆర్. ప్రసాద్
పాటలు : కొసరాజు రాఘవయ్య, తాపీ ధర్మారావు
సంగీతం : మాస్టర్ వేణు
నృత్యములు : వెంపటి

డైరక్టర్ :
తాపీ చాణక్య

ప్రొడ్యూసర్ :
సి. వి. ఆర్. ప్రసాద్

ఆర్టు - పబ్లిసిటీ : సి. హెచ్. ఇ. ప్రసాద్
మేకప్ : కె. నాగేశ్వరరావు, ఎ. పోతరాజు
దుస్తులు : బుచ్చిరాజు, సత్యనారాయణ
స్టిల్సు : జి. గంగాధరరావు
ఫొటోగ్రఫీ : కమల్ ఘోష్
సౌండ్ రికార్డింగ్ : కె. ఆర్ రామస్వామి, జె. సూర్యనారాయణ
స్టుడియో : నరసు, వీనస్
ప్రాసెసింగ్ : విజయా లేబరేటరీ (వెంకటరామన్)
ఎడిటింగ్ : తిలక్, సంజీవి
ప్రొడక్షన్ : తమ్మారెడ్డి కృష్ణమూర్తి

సహాయకులు :

డి. వి. కృష్ణారావు, విరామ్‌చంద్ B.A. (Hons), ఎస్. వి. శేషన్, తంబి, ఎ. పి. ఆర్ముగం, డామినిక్, కృష్ణ, పట్నారామారావు, బుజ్జి, భాస్కరాచారి.

అసోసియేట్ డైరక్టర్ : జి. కబీరుదాసు

★

H. M. V. రికార్డులలో పాటలు వినండి

నవయుగ రిలీజు

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-2.